
https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

పేజీలు : 8

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



సోమవారం / నవంబర్ 14 / 2022

https://vijayamdaily.com

# బట్టీల్లో బలైపోతున్న బానిస బతుకులు...



- ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాల్యం...
- కూలీలకు కనీస సదుపాయాలు అందని వైనం....
- అడవి అడ్డాగా చీకటి వ్యాపారం
- చైల్డ్ వెల్ఫేర్ అధికారి దృష్టి సారించాలి...

**మణుగూరు/అశ్వాపురం నవంబరు 13,(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బి జి కొత్తూరు, సీతారాంపురం, మావిళ్ళవాయి, వెంకటాపురం, తదితర గ్రామంలో అక్రమ ఇటుక బట్టి వ్యాపారం జోరుగా సాగుతుంది. ఏడాదికి వంద కోట్ల వరకు ఈ చీకటి వ్యాపారం జరుగు తుందని సమాచారం. ఈ చీకటి వ్యాపారాలు నిర్వహించే గుత్తేదారులు చతిస్గడ్ ఒరిస్సా వంటి ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకుని వచ్చి బానిసలుగా చేసి వెట్టి చాకిరి చేయిస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇటుక బట్టి వ్యాపారం నిర్వహిస్తున్న ప్రబుద్ధులు కూలీలకు కనీస వైద్య సదుపాయాలు నిర్వహించకుండా వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. పొట్ట చేత్తో పట్టుకుని పరాయి రాష్ట్రం నుంచి వచ్చిన ఆదివాసులు వేతనాలు విషయంలో ప్రశ్నించే పరిస్థితులు లేకపోవడంతో ఇటుకబట్టి వ్యాపారులు ఆడిందే ఆట పాడిందే పాటగ కొనసాగుతుంది. మండలంలోని పరిసర ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఇక్కడ నుండి ఇంటి నిర్మాణాలకు ఉచితంగా ఇటుక సరఫరా చేయడంతో స్థానిక అధికారులు ఇటుక బట్టీ వ్యాపారాలలో ఏమిఅవకతవకలు జరిగినా రాజకీయ నాయకులు అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరనే

- మిగతా 2లో

## పాలేరులో సీపీఎం పోటీ..?

- గులాబీ శ్రేణుల్లో గుబులు
- నిస్తేజంలో కందాళ వర్గీయులు
- కలవరంలో తుమ్మల వర్గీయులు
- బాగైందనుకుంటున్న ప్రతిపక్షాలు
- పాలేరు నియోజకవర్గంలో షూరు అయిన పొలిటికల్ వార్

పాలేరు నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారింది.. సాధాహరణ ఎన్నికలకు ఒక ఏడాది ముందుగానే ఎన్నికల స్టంట్ షూరు అయ్యింది..తమ్మినేని వీరభద్రం ఆదివారం ఓ గ్రామంలో చేసిన సంచలన వ్యాఖ్యలు పుణ్యామా..? అని ఖమ్మం జిల్లాలో మరోసారి రాజకీయ చర్చకు తెరలేపింది. దీంతో గులాబీ శ్రేణుల్లో కలవరం మొదలైంది.. ఓ వర్గం నాయకులు, కార్యకర్తలు నిస్తేజంలో ఉండిపోగా, మరో వర్గం నాయకుల్లో గందరగోళం షూరు అయ్యింది. ఇదిలా ఉంటే ప్రతిపక్షాలు మాత్రం అమ్మ బాగైంది.. బాగంటే బాగైందని చంకలు కొడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇదింతా ఎందుకు రాస్తున్నామంటే తమ్మినేని వీరభద్రం ఉన్నోడు ఉండగా ఏదో ఒక రాజకీయ బాంబు వేయాల్సిందేగా..? అందుకే ఆయన మునుగోడు ఉప ఎన్నిక తరువాత సంచలన బాంబు పెల్చినట్లే కనిపిస్తోంది. అసలు ఏంటీ ఈ రాజకీయ బాంబు.. ఎవరు పెల్చారు.. ఎవరికి తగిలింది..? ఎందుకు తగులుతుందో..? విజయం తెలుగు దినపత్రిక అందించే అద్భుత రాజకీయ విశ్లేషణాత్మక కథనం మీకోసం..





**(కూసుమంచి-విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోనే రాజకీయ చతురుత, చాణుక్యత, రాజకీయ చైతన్యం కల్గిన నియోజకవర్గాలు చాలా తక్కువ ఉన్నాయి. అందులో ఒకటి పాలేరు నియోజకవర్గం. ఎంతటి వారైనా పాలేరుప్రజలకు భయపడాల్సిందే. పాలేరు ఓటర్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో కూడా తెలియదు.. అంతటి రాజకీయ చైతన్యం కల్గిన ఈ పాలేరు నియోజకవర్గంలో ఈ ఏడాది రాజకీయం రసవత్తరంగా మారే అవకాశం కనిపిస్తున్నట్లే కనిపిస్తుంది. 1962లో ఖమ్మం నియోజకవర్గం నుంచి విడిపోయిన పాలేరు నియోజకవర్గం ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరగ్గా 11 సార్లు

- మిగతా 2లో

## నెల్లిపాక సహకార సంఘంలో అవకతవకలు...

### గన్ని బ్యాగుల మాయం..? | పట్టించుకోని అధికారులు....



**అశ్వాపురం నవంబరు 13, (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలంలో గల నెల్లిపాక సహకార సంఘంలో అవకతవకలు జరుగుతున్నాయని పాలకవర్గాలకు సహకార సంఘంలో రైతులు ఎన్నిసార్లు తమ గోడు వెళ్లబుచ్చుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని గత రెండు ధాన్యం కొనుగోలు సీజన్లలో ఎన్ని వేల గన్ని బ్యాగులు మాయం అయ్యాయో, ఎంత నూర తోలారో లెక్క తేలేలా లేదు. వాటి విలువ ఎన్ని లక్షల్లో ఉంటుంది, ఇందుకు బాధ్యులు ఎవరు..? అనే దానికి

- మిగతా 2లో



## మోడీ ఓ ఫాసిస్టూ...

- దోపిడిదారుల మూఠాకు నాయకుడు ఆయన
- కేసీఆర్ నైజాం దొర.. మోదీ హిట్లర్
- ప్రధానికి తెలంగాణలో తిరిగే నైతిక హక్కులేదు
- భారతదేశంలోనే మోసపూరిత ప్రధాని నరేంద్రమోడీ
- ప్రధానిపై విరుచుకుపడ్డ కూనంనేని
- సింగరేణి ప్రైవేటీకరణ చేయమంటూనే మైన్స్‌లను కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్న మోదీ
- పొత్తులు మునుగోడు వరకే.. సింగరేణి ఎన్నికల్లో పొత్తులుండవు
- విలేకర్ల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**ఖమ్మంప్రతినిది, నవంబర్ 13(విజయంన్యూస్):** ప్రధాని నరేంద్రమోడీ ఓ పాసిస్టూ అని, పుట్టు అబద్దాల కోరు, ఇంతటి అబద్దాలు అడే ప్రధానిని భారతదేశంలో ఎప్పుడు చూడలేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ఖమ్మం జిల్లా సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో కూనంనేని సాంబశివ రావు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ రామగుండం వస్తున్న సందర్భంగా

- మిగతా 2లో

# బట్టీల్లో బలైపోతున్న బానిస బతుకులు...

**(మొదటి పేజీ తరువాయి)**

ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.వీరెవరు పట్టించుకోకపోవడంతో కూలీల బతుకులు బట్టీల్లోనే బానిసలుగా మారుతున్నాయి. అంతేకాక కూలీల పిల్లలని కూడా శ్రమకు మించిన పనినీ చేయించడంతో వారి బాల్యం బట్టిల్లోనే బలవుతుంది. బాల కార్మిక వ్యవస్థను రూపు



మాపెందుకు అనేక చట్టాలు ఉన్నా అవి రూపు దిద్దుకొని కార్యరూపం దాల్చకపోవడంతో ఇలాంటి ఆకృత్యాలు చోటుచేసుకుంటున్నాయి. నేటి భాలలే రేపటి పౌరులు అన్న మాటలు రాతలకే పరిమితమయ్యాయి కానీ చేతల్లో అమలు కాలేదు బాల్యం నుండి పలక బలపం పట్టి బడులకు వెళ్లి విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన చిన్నారులు చిన్న చేతులతో పారపట్టి తట్టలతో మట్టి మోస్తూ ఇటుకలు తయారు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉండటానికి ఇల్లు తాగటానికి మంచి నీటి సదుపాయాలు సమకూర్చడంలో ఇటుక దందా చేసే వ్యాపారులు పూర్తిగా విఫలమయ్యారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు స్మైల్ టీంలు చైల్డ్ వెల్ఫేర్ సొసైటీలు ఉన్న పట్టించుకునే పాపాన పోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణాల్లో అడప దడప దాడులు చేసి బాల కార్మికులతో పనిచేయిస్తున్నందుకు షాప్ యజమానులకు కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్పా వీరిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇంత అక్రమ వ్యాపారం జరుగుతున్న ప్రభుత్వ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవటంతో వలస కూలీల జీవితాలు బట్టిల్లోనే బలి కావలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇటుక బట్టిలను కాల్చేందుకు పచ్చని అటవీ సంపదను కొల్లగొడుతున్నా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఫారెస్ట్ అధికారులు పట్టించుకోకపోవడంతో జనాలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు స్పందించి ఇటుక బట్టీలు నిర్వహిస్తూ అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకొని భట్టిల్లో బానిసలుగా ఉన్న కూలీలకు విముక్తి కలిగించే కార్మిక చట్టాలను అనుసరించి జీతభత్యాలను చెల్లించాలని పలువురు కోరుతున్నారు. అంతేకాక బానిసలుగా ఉన్న కులాలకు విముక్తి కలిగేలాగ చిన్నారులకు చదువులు నేర్పించేందుకు పాఠశాలలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

# మోడీ ఓ ఫాసిస్టూ...

**(మొదటి పేజీ తరువాయి)**

గో బ్యాక్ మోడీ అంటూ కమ్యూనిస్టు పార్టీలు నినాదం చేసి ఆందోళన చేయడం జరిగిందన్నారు. ప్రధానిగా భారతదేశంలో ఎక్కడైన తిరిగే అవకాశం ఉంటుందని, అందులో తప్పేమిలేదన్నారు. అయితే గడిచిన 8ఏళ్ల కాలంలో ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని అన్నారు. ఒక్కటంటే ఒక్కటి కూడా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా ఏం ముఖం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారని ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీగా ప్రశ్నించామని, ప్రశ్నించడమే తప్పా..? అని అన్నారు. దీంతో నాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా 7వేల మంది సీపీఐ, మహిళ, కార్మిక, విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. నిన్న ప్రధాని మోదీ పర్యటన ప్రజాస్వామ్య స్ఫూర్తి విరుద్ధంగా సాగిందన్నారు. ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తూ రాజ్యాంగని అవిత్ర చేస్తూ మోదీ పర్యటన సాగిందని ఆరోపించారు. ఇప్పుడు కమ్యూనిస్టు పార్టీలనుతిట్టాని వాళ్ళు లేరు, ఎరువుల పరిశ్రమ ఓపెనింగ్ చేస్తుంటే కమ్యూనిస్టు అడ్డుకున్నారు అని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఒక వేపు జాతికి అంకితం అంటూ అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేస్తూ అమ్ముకుంటు ధారాదత్తం చేస్తుంటే ఎందుకు అడ్డుకోకూడదా..? అని ప్రశ్నించారు. రామగుండం ఎరువులు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయము అని హామీ ఇవ్వమని అడిగాం తప్పా..? అని ప్రశ్నించారు.

ప్రభుత్వ సంస్థలు అమ్ముతున్న వాళ్ళు.... ఎరువుల పరిశ్రమను జాతికీ అంకితం చేస్తున్నాము అంటే నమ్మాలా..? అని విమ్మర్శించారు. మోదీ పాలన లో దేశం అధోగతి లో పయనిస్తోందని ఆరోపించారు. దేశ సంపద కొంత మంది చేతుల్లోకి వెళ్లి ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం ఐన్నదని,, దోపిడీ దారుల బృందాలకు నాయకుడు మోదీ అని ఆరోపించారు. వేల కోట్ల తో ఎమ్మెల్యేలను కొంటూ దోపిడీ దారులు అని ఆరోపణలు చేస్తున్న మోదీ మోసగాడు, అబద్ధాల కోరు దేశంలో ఎవరు లేరని, దేశ ప్రధానిగా ఒక నిమిషం అధికారంలో ఉండే హక్కు లేదని స్పష్టం చేశారు. దక్కన్ పాలనా జరిగిన అగ్రిమెంట్ ప్రకారం గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఎక్కడ నిధులు ఉన్న అది సింగరేణి కీ చెందుతుందని, అది చరిత్ర చెబుతుందన్నారు. సింగరేణిలో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి వాటా ఉంటే ప్రైవేటీకరణ ఎలా సాధ్యమని ప్రధాని చెబుతుండటం, సింగరేణి పరిధిలోకి వచ్చే మైన్స్ ను, కోల్డ్ లను విభాగాలుగా విభజించి టెండర్లకు పిలవడమేంటని ఆరోపించారు. కోయగూడం కోల్డ్ మైన్ ను విభన చేసి రూ.24,000 కోట్లతో అరవిందో కంపెనీకి సింగిల్ టెండర్ కు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి అల్లుడికి అప్పగించలేదా..? ఇది నిజం కాదా...? అని ప్రశ్నించారు. శ్రావణపల్లి, మందమర్రి, కల్యాణగని, ఓసీ3, జేవీఆర్ లను ప్రైవేట్ పరం చేసేందుకు కుట్రపన్నుతున్నది వాస్తవం కదా..? అని ప్రశ్నించారు. సింగరేణి సంస్థ రూ.400 కోట్లు ఖర్చుతో బొగ్గు అన్వేషణ కోసం తమ సొంత నిధులను ఖర్చు చేసిందని ఆరోపించారు. సింగరేణి నీ ప్రవేట్ పరం చేసే హక్కు కేంద్రానికి లేదని అబద్ధాలు చెబుతూ మోదీ, అనేక కంపెనీలకు అప్పచెప్పేందుకు కుట్ర చేస్తున్నాడని దుయ్యబట్టారు. సంపద కాపాడటం మా వంతు బాధ్యతగా ఉద్యమాలు చేస్తామని అన్నారు.

### మునుగోడు వరకే టీఆర్ఎస్‌తో పొత్తులు

మునుగోడు ఉప ఎన్నిక విషయంలో బీజేపీని ఓడించడం కోసమే టీఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకున్నామని, తద్వారా బీజేపీ స్పీడ్ ను తగ్గించగలిగామని అన్నారు. కమ్యూనిస్టుల వల్ల టీఆర్ఎస్ గెలిచిందనేది మునుగోడు ఉప ఎన్నిక నిరూపించిందన్నారు. అయితే టీఆర్ఎస్‌తో పొత్తు కేవలం మునుగోడు వరకేనని, భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో ఎలాంటి నిర్ణయమైన జాతీయ పార్టీ చూసుకుంటుందన్నారు. త్వరలో సింగరేణి ఎన్నికలు జరగబోతున్నాయని, ఆ ఎన్నికలకు టీఆర్ఎస్ అనుబంద కమిటీలతో ఏఐటీయుసీ కార్మిక సంఘం పొత్తు పెట్టుకోవడం లేదని, ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఎప్పటికి సీపీఐ పార్టీ కార్మికులు, కర్షకుల పక్షాన ఉంటుందన్నారు. టీఆర్ఎస్ పార్టీ కార్మికులకు, కర్షకులకు వ్యతిరేకంగా ఉంటే, ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే కచ్చితంగా వ్యతిరేకిస్తామని అన్నారు. ఒకానోక దశలో కేసీఆర్ నిజాం దొర అయితే మోడీ హిట్లర్ లాంటి వాడని ఆరోపించారు. హిట్లర్ ను కొట్టడానికి దొరలేంతమందినైనా కలుపుకుని పోవాల్సిన అవసరం ఉంది కాబట్టే పొత్తు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడుకుంటామని స్పష్టం చేశారు. కోయగూడ కోల్డ్ పనులను సీపీఐ పార్టీ అడ్డుకుంటుందన్నారు.

# పాలేరులో సీపీఎం పోటీ..?

**(మొదటి పేజీ తరువాయి)**

కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, టీఆర్ఎస్ పార్టీలు ఒక్కోక్క సారి విజయం సాధించాయి. టీఆర్ఎస్ పార్టీ కూడా జనరల్ ఎన్నికల్లో గెలవలేదు. కేవలం ఉప ఎన్నికలో మాత్రమే మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాచికలు పనికొచ్చాయి. ఆతరువాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు 5వేల ఓట్లతేడాతో అనాటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి చేతిలో ఓటమి చెందారు. అభివద్దిగా పేరుగాంచి, జిల్లాలోనే ఏకశత్రాధిపత్యం వహించే తుమ్మల నాగేశ్వరరావు రాజకీయాలకు కొత్తగా వచ్చిన కందాళ ఉపేందర్ రెడ్డి చేతిలో ఓటమి చెందారు. ఎంత అభివద్ది చేసిన ప్రజల ముందు బలాదూరే కావాల్సి వచ్చింది. అంతటి చైతన్యవంతమైన నియోజకవర్గం పాలేరు నియోజకవర్గం.

### తమ్మినేని వ్యాఖ్యలతో ప్రకంపనాలు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడులో ఉప ఎన్నిక అనంతరం అంతహాట్ ఆ హాట్ టాఫిక్‌గా మారింది. మునుగోడు ఎన్నికల్లో సీపీఎం, సీపీఐ పార్టీలతో పొత్తుపెట్టుకుని బరిలో నిలస్తే 10వేల ఓట్లతేడాది విజయం సాధించారని, కమ్యూనిస్టులు లేకపోతే కచ్చితంగా టీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందే అవకాశం ఉందని చెప్పారు. ఆ దోస్తి ఇంకా కొనసాగాలని టీఆర్ఎస్ పార్టీ భావిస్తోందని, మనం కూడా అలాగే ఆలోచిస్తున్నామని తెలిపారు. అదే జరిగితే పాలేరు నియోజకవర్గం నుంచి సీపీఎం పోటీ చేస్తుందని, కచ్చితంగా గెలుస్తుందని పెద్ద రాజకీయ బాంబు పెల్చారు. దీంతో ఒక్కసారిగా జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలోని టీఆర్ఎస్ శ్రేణుల్లో ఒక్కసారిగా ఉలిక్కిపాటైనట్లైంది. ఆయన చేసిన వ్యాఖ్యలు మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం కావడంతో టీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల వర్గీయుల్లో కలవరం మొదలైనట్లే కనిపిస్తోంది. ఇప్పటి వరకు మేమే హీరోలం, మాకే సీటు వస్తుందని ఎవరికి వారు మేకపోతు గాంభీర్యం చూపించిన రెండు వర్గాల నాయకులు, కార్యకర్తలు ఆదివారం తమ్మినేని ప్రకటనతో కొంత ఆలోచనల పడ్డారు. పోత్తులు ఉంటే కచ్చితంగా సీపీఎం పార్టీకి టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాట. సీపీఎం, టీఆర్ఎస్, సీపీఐ పార్టీలు ఇప్పటికే పొత్తులు డిసైడ్ అయ్యాయని, కొంత మందిని ఎంపిక చేసినట్లు తెలుస్తున్నప్పటికి అది అధికారికంగా ప్రకటించలేదు. టిక్కెట్ కచ్చితంగా సీపీఎంకు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే తమ్మినేని వీరభద్రం పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. అందుకుగాను ఆయన ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలతో మాట్లాడి వారికి భరోసా కల్పిస్తున్నారు. నేను ఉన్నాను మీకు, కచ్చితంగా మంచి రోజులు రాబోతున్నాయి, రాబోయే కాలంలో అంతా మంచి జరగబోతుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలందరు ఈలకొట్టేది కాకుండా ప్రజలందర్నికలిసి అవగాహణ కల్పించాలని కోరారు. కార్యకర్తలు ఈలలవేస్తే ఓట్లు రాలవని, కష్టపడి పనిచేయాలని కోరారు. ఇలాంటి ప్రకటనతో ఒక్క సారిగా రాజకీయ హాడాహుడి షూరు అయ్యింది.




### సీటు మాకేనంటున్న టీఆర్ఎస్ నాయకులు

పాలేరు నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీ నుంచి రెండు పెద్ద తలకాయలు పోటీ పడుతున్న క్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లలతో ఒక్క సారిగా సంచలనం లేపారు. దీంతో స్పందించిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు టీఆర్ఎస్ పార్టీకే టిక్కెట్ వస్తుందని, కందాళ ఉపేందర్ రెడ్డికి మాత్రమే సీటు వస్తుందని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. అలాగే తుమ్మల వర్గీయులు కూడా తమ్మినేని వీరభద్రం దెబ్బకు కుదైలైయ్యినట్లే కనిపిస్తున్నారు. తుమ్మల వర్గీయులు కూడా కచ్చితంగా మాకే టిక్కెట్ ఖాయమని చెబుతున్నారు. ఇంతకి ఎవరికి టిక్కెట్ వస్తుందో తెలియదు కానీ, ప్రస్తుతం పాలేరు నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారిందనే చెప్పాలి. అయితే తమ్మినేని చెప్పిందే నిజమైతే ఇప్పటి వరకు టీఆర్ఎస్ పార్టీని మోస్తున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎటు వెళ్లాలి, ప్రస్తుతం సిట్టింగ్ సీటులో కుర్చున్న కందాళ ఉపేందర్ రెడ్డి పరిస్థితి ఏంటిని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటి వరకు మిత్రులుగా ఉన్న నేతలు సడన్‌గా శత్రువులు అవుతుంటే, శత్రువులుగా ఉన్న నేతలు మిత్రులుగా మారే పరిస్థితి కనిపిస్తోంది.. అందుకే అంటారు.. రాజకీయంలో శాశ్వత శత్రువు, శాశ్వత మిత్రువు లేరని. అదే జరుగుతుంది ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే.. చూద్దాం రాబోయే రోజుల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో..? ఎవరకి టిక్కెట్ వస్తోందో వేచి చూడాల్సిందే..?

# నెల్లిపాక సహకార సంఘంలో అవకతవకలు...

**(మొదటి పేజీ తరువాయి)**

సమాధానం లభించడం లేదు. ఇంత జరుగుతున్నా పాలకవర్గం కానీ సిబ్బంది కానీ ఎందుకు స్పందించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే మల్లెలమడుగు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎన్ని లారీల సూర తోలారు, వాటికి ఎంబీ రికార్డ్ చేయకుండానే ఎలా బిల్లులు చేస్తారని పలువురు నిలదీస్తున్నారు. ఈ బిల్లులు ఒక సంస్థపై కానీ, ఏజెన్సీ, ట్రాన్స్?పోర్ట్ పై కానీ చేయాల్సి ఉండగా ఒక వ్యక్తి పేరు మీద ఎలా చేశారనే దానికి సమాధానం లేదు. సంఘంలో జరుగుతున్న అవకతవకలపై జిల్లా అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ వారు స్పందించకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత పాలకవర్గాల సమయంలో ఈ సహకార పరపతి సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది. అభివృద్ధిలో కూడా మొదటి స్థానం సాధించి అధికారుల మన్ననలు పొందింది. ప్రస్తుత పాలకవర్గం హయాంలో మూడు సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై వివరణ కోరగా సిబ్బంది పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.







# ఉద్యోగుల, ఆరోగ్యం, భద్రత ప్రభుత్వ బాధ్యత

## ఆర్టీసీలో పనిచేసే వారందరికీ సంస్థ బాధ్యత తీసుకుంటుంది

## సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్):** రాష్ట్ర ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్యంపై టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం 'గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ పేరిట హెల్త్ క్యాంప్ చేపట్టిందని, వారి ఆరోగ్య బాధ్యత సంస్థపై ఉందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తోం దన్నారు. ఆదివారం ఖమ్మం బస్ స్టాండ్ నందు నిర్వహించిన టీఎస్ఆర్టీసి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య శిభిరాలు నిర్వహిస్తాందని అన్నారు.

సంస్థలోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న సుమారు 50 వేల మంది ఉద్యోగులకు రోగ నిర్ధారణ పరీక్షలు చేసి 'హెల్త్ ప్రొఫైల్‌రూపొందించను న్నామని పేర్కొన్నారు. ఉద్యోగులు ఆరోగ్యపరంగా సరిగ్గా ఉంటేనే సంస్థ ఆర్థికంగా పురోగతి సాధిస్తుందన్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్‌ను విజయవంతం చేస్తున్న ఆర్టీసీ డీఎంలు, రీజియన్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు, వైద్యులకు, సిబ్బందిని మంత్రి పువ్వాడ అభినందించారు. ఉద్యోగుల ఆరోగ్య రక్షణతో పాటు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హెల్త్ ప్రొఫైల్ ఉపయోగ పడుతుందన్నారు. ఉద్యోగులు తార్నాకలోని ఆర్టీసీ ప్రధాన ఆస్పత్రిలో ఉద్యోగుల ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ డేటా బేస్‌లో సమగ్ర సమాచారం నిక్షిప్తం చేయనున్నట్టు చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఖమ్మం లోని మమత ఆసుపత్రిలో వైద్య చికిత్సలు ఉచితంగా పొందేందుకు ఆదేశాలు ఇస్తామని, ఉద్యోగులు అన్ని వైద్య చికిత్సలు ఉచితంగా పొందాలని సూచించారు. కేవలం ఉద్యోగుల స్వయం శక్తిపైనే ఆర్టీసి సంస్ధనడుస్తుందని, ఇది మనందరి సంస్థ అని.. దీనికి యజమానులు, కార్మికులు ఎవరు లేరని అన్నారు. ఎన్నో కష్టపరిస్థితులను ఎదుర్కొని సంస్థను నడిపించుకుంటు న్నామని, కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులను కూడా అధిగమించామని గుర్తు చేశారు. అనేక మంది ఆర్టీసీని ఆగం చేయాలనే ఉద్దేశంతో చేసిన ప్రయత్నాలను ఎదుర్కొని నిలుచున్నమని అన్నారు. కరోనా సమయంలో తీవ్రంగా నష్టపోయామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పలు నిర్ణయాల మేరకు నేడు సంస్థ సాదారణ స్థితికి చేరుకుని ప్రజారవాణాను మెరుగుపరిచి మరింత ఎక్కువ సేవలు అందించగలుగుతున్నామని అన్నారు. దాదాపు 70కోట్ల నష్టం ఉన్న ఖమ్మం రీజియన్ ను రూ.10కోట్లకు తగ్గించుకుని.. నేడు ఖమ్మం డిపో లాభాల్లోకి తీసుకురావడం గర్వకారణం అని అన్నారు. కోవిడ్ అనంతరం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి కేసీఅర్ గారు రూ.15 వందల కోట్ల తక్షణ సహాయం అందించి సంస్థ ఉద్యోగులకు జీతాలు, ఈఎంఐలు, అద్దెలు చెల్లించగలిగామని అన్నారు.

ప్రభుత్వం సంస్థను కన్నబిడ్డ వలే కాపాడుకుంటుందని, ముఖ్యమంత్రి కేసీఅర్ గారు సంస్థను ప్రోత్సహిస్తూ, కొత్త కొత్త ఆవిష్కరణలు చేస్తూ సంస్థను ముందుకు నడిపిస్తున్నారని వివరించారు. మీ అందరి కోరిక, సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న పీఆర్ఎస్ అమలుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ అంశం ముఖ్యమంత్రి కేసీఅర్ గారి దృషిలో ఉందని, వారి నిర్ణయం మేరకు అందరికీ పీఆర్ఎస్ వస్తోందన్నారు.

కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, ఎ ఎమ్ సి చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఇ డి వెంకటేశ్వర రావు అర్ ఎమ్ అర్ టి సి ఎస్తేర్ ప్రభులత, డివిఎమ్ భవాని ప్రసాద్, ఖమ్మం యూనిట్ వైద్యులు గిరిసింహా రావు, సీనియర్ మెడికల్ అధికారి శైలజ, డాక్టర్ శ్రీనివాసరావు, డిపో మేనేజర్ శంకర్ రావు, పర్సనల్ ఆఫీసర్ విలాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన ఆదర్శ్ నగర్

## మణుగూరులో ఘనంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం...



**మణుగూరు నవంబరు, 13(విజయం న్యూస్):** మణుగూరు పట్టణం లోని ఆదర్శనగర్ గ్రామానికి చెందిన సాయి సిల్క్స్ యజమాని కేతా సాంబశివరావు 3వ సారి అయ్యప్ప మాలధారణ సందర్భంగా తన ఇంటి ఆవరణ లో సుమారు 500 మంది అయ్యప్పలు ను ఆహ్వానించి ఘనంగా పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పడిపూజా కార్యక్రానికి పండిట్ జి శ్రీ కాళీమాత ఆలయ ప్రదాత మరియు అర్చకులు శ్రీ ఉప్పల సత్యనారాయన శాస్త్రి గారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేశారు. ఈయొక్క పడిపూజా కార్యక్రమానికి తనుగుల శ్రీను గురుస్వామి పీఠం,తాత ప్రసాద్ గురుస్వామి పీఠం,యాకయ్య గురుస్వామి పీఠం, మరియు గురుస్వాములు. చింతల శ్రీను గురుస్వామి, పొనగంటి కృష్ణ గురుస్వామి, చిట్టిబాబు గురుస్వామి, చెప్పుల షాపు వీరయ్య గురుస్వామి, రామ్మూర్తి గురుస్వామి, చక్రపాణి గురుస్వామి,కొండబాబు గురుస్వామి, చామంచుల కృష్ణ గురుస్వామి, రామగిరి మనోజకుమార్ స్వామి, జెట్టి నాగార్జున స్వామి,మెడికల్ షాప్ శ్రీను స్వామి, బాలు గురుస్వామి, లక్ష్మణ్ స్వామి, ప్రభాకర్ రెడ్డి జగ్గారం కృష్ణ గురుస్వామి, శివమాల ధారణ భక్తులు బద్దం శ్రీనివాసరెడ్డి స్వామి,జమాలపురి సురేష్ స్వామి,శ్రీను స్వామి,అయ్యప్ప మాలధారణ స్వాములు,అయ్యప్ప సివిల్ భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.







విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్దంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

# పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయం

- **కమ్యూనిస్టులతో టీఆర్ఎస్ పొత్తు కావాలని భావిస్తుంది**
- **మనము అదే అనుకుంటున్నాం**
- **టీడీపీ వచ్చిన కలుపుకపోతం..సీట్లు అన్నుండకపోవచ్చు**
- **ఈలలేస్తే సరిపోదు.. కష్టపడి పనిచేయాలే**
- **ముత్తగూడెం సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేసిన తమ్మినేని వీరభద్రం**

**(ఖమ్మం రూరల్-విజయంన్యూస్):** పాలేరు నియోజకవర్గంలో ఎర్ర జెండా ఎగరడం ఖాయం.. మనం గెలుస్తున్నాం.. ఈలలు కొడితే ఓట్లు రావు.. కష్టపడి పనిచేయాలి.. రాబోయేది మన కాలమే.. మంచి రోజులు ముందున్నాయి.. ఇన్నేళ్ల కష్టానికి ఫలితం రాబోతుంది. అందరు కష్టపడి పనిచేయండి అంటూ సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కార్యకర్తలకు సూచించారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టుల వల్ల టీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిందని అందరు అనుకుంటున్నారు. అందుకు సంతోషంగా ఉంది. అక్కడ మార్క్సిస్ట్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారు. తద్వారా దేశాన్ని నాశనం చేస్తున్న నరేంద్రమోడీ పార్టీ దారుణంగా ఓడిపోయిందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఇలాగే పోరు కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ తో పొత్తు ఉండొచ్చు అని అన్నారు. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో ఒక్క సీటు కూడా పోకుండా సీపీఎం, సీపీఐ, టీఆర్ఎస్ కూటమి గెలుస్తుందని చర్చ జరుగుతోందని, మనమూ కూడా ఆలోచిస్తున్నామని, పొత్తు ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. కానీ గతంలో మాదిరి, టీడీపీకి ఒకటీ, రెండు సీట్లు ఇచ్చిన పరిస్థితి ఉండకపోవచ్చని అన్నారు. వాళ్ళు (టీఆర్ఎస్) చెబుతున్న లెక్కల ప్రకారం పాలేరులో ఎర్ర జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. మనం పోటీ చేసే అవకాశం ఉందని, అందుకు గాను కార్యకర్తలు, నాయకులు సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈలలు వేస్తే సరిపోదు.. చాలా కష్టపడాల్సి ఉంటుందని సూచించారు. ఎన్నికలకు ఏడాది సమయం మాత్రమే ఉందని, కార్యకర్తలు, నాయకులందరు కష్టపడాల్సిన సమయం అసన్నమైందన్నారు. ప్రతి గ్రామాల్లో కార్యకర్తలు ప్రచారం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. మీ అందరి ఆశీస్సులుంటే కచ్చితంగా మార్క్సిస్ట్ పార్టీ జెండా పాలేరులో ఎగరడం ఖాయమని అన్నారు.

**చర్చాంశనీయమైన తమ్మినేని వ్యాఖ్యలు**

పాలేరు నియోజకవర్గం ప్రస్తుతం టీఆర్ఎస్ పార్టీ నుంచి సిట్టింగ్




ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఉన్నారు. మరో వైపు ఆ పార్టీ నుంచి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది.. సీపీఎం పార్టీ కార్యకర్తల బలం ఉంది. ఈ క్రమంలో తమ్మినేని వీరభద్రం ఆదివారం చేసిన సంచలన వ్యాఖ్యలు గులాబీ పార్టీలో గుబులు పుట్టిస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులు ఆశీస్తున్న సీటుపై తమ్మినేని కన్నేసినట్లే ఆయన చేసిన వ్యాఖ్యలు కనిపిస్తున్నాయి. సీపీఎం పార్టీ కచ్చితంగా గెలుస్తోందని, టీఆర్ఎస్ తో పొత్తు వల్ల సీపీఎం కేటాయించే అవకాశం ఉండోచ్చని తమ్మినేని వ్యాఖ్యలు పాలేరు నియోజకవర్గ గులాబీ గూటిలో కలవరం మొదలైనట్లు కనిపిస్తుంది. మొత్తానికి తమ్మినేని వీరభద్రం లేదా సీపీఎం పార్టీ పాలేరు టిక్కెట్‌ను కోరుతున్నట్లే కనిపిస్తున్నారు..? చూద్దాం రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో..?



## మల్లికార్జున స్వామి దేవాలయం గజస్తంభ ప్రతిష్ట

**ఆశ్వపురం నవంబరు 13 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మల్లెలు మడుగు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం గజస్తంభ ప్రతిష్ట పనులు ప్రారంభించడానికి మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు గారు 16/ 11/ 2022వ తేదీన ఉదయం 10 గంటలకు మల్లెలు మడుగు గ్రామానికి చేరుకొని గజస్తంభ ప్రతిష్ట పనులు ప్రారంభిస్తారని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమానికి మొండికుంట మరియు మల్లెలమడుగు గ్రామంలోని ప్రజలు, భక్తులు, అత్యధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నా శ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ.

# మధుకాన్ షుగర్ ప్యాక్టరీ వద్ద రైతులు ఆందోళన

- **కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్**
- **మద్దతు ధర లేకుంటే ఆందోళన చేస్తమన్న రైతు సంఘం నాయకులు**

**(నేలకొండపల్లి-విజయంన్యూస్):** నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వర పురం గ్రామంలో ఉన్న మధుకాన్ షుగర్ ప్యాక్టరీ వద్ద చెరుకు రైతులు ఆందోళన చేశారు. ఆదివారం చెరకు క్రషింగ్ ను ఖమ్మం ఎంపీ నామా



నాగేశ్వరరావు ప్రారంభించగా, రైతులకు కానీ, రైతు సంఘాల నాయకులకు ఎలాంటి సంబంధం లేకుండా, సమాచారం లేకుండా క్రషింగ్ ను ప్రారంభించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూసుమంచి, నేలకొండపల్లి మండలాల నుంచి పెద్ద సంఖ్యలో చెరకు రైతులు తరలివచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతేడాది కూలీ ధర తక్కువ ఉండేదని, ఎరువుల ధర, సాగు వ్యయం కొంత తక్కువ ఉండేదని, ఆ సమయంలో మద్దతు ధర రూ.3వేలు ఇచ్చిన



రైతులు ఇబ్బంది పడలేదన్నారు. కానీ ప్రస్తుతం సాగు ఖర్చులు పెరిగాయని, చెరకు కోత కూలీలకు ఒక్కొక్కరికి రోజుకు రూ.450 నుంచి 600 ఇవ్వాల్సి వస్తుందని, ఎరువుల ధరలు పెరగడంతో పాటు ట్రాన్స్ పోర్ట్ ధరలు కూడా పెరిగాయన్నారు. అందుకు పెరిగిన ధరలకు అనుగుణంగా చెరకు మద్దతు ధరను పెంచాలని రైతులు కోరుతున్నారు. మద్దతు ధర రూ.4500 చొప్పున చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. మధుకాన్ షుగర్ మేనేజింగ్ డైరక్టర్ నామా ముత్తయ్య ద్వారా చెప్పిన ప్రయోజనం లేకపోవడంతో వందలాధి మంది రైతులు ప్యాక్టరీకి చేరుకుని క్రషింగ్ నిలిపివేసే ప్రయత్నం చేశారు. అయితే నామా నాగేశ్వర రావు రైతులతో మాట్లాడతానని, కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరినట్లు సమాచారం. అయితే కార్యక్రమం అనంతరం రైతులకు నామా నాగేశ్వరరావు కలవకుండా కంపెనీ మేనేజర్లను పంపించారని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇందుకు గాను భవిష్యత్ కార్యాచరణ విషయంలో రైతు సంఘాలు పలు దఫాలుగా ఆందోళన చేయాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.

# శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

- **సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భాస్కర్ నగర్ కాలనీ రోడ్డు నిర్మాణం.**

**బూర్గంపహాడ్ నవంబర్ 13 (విజయం న్యూస్):** స్థానిక మండలం సారపాక పంచాయతీ పరిధిలోని భాస్కర్ నగర్ కోడిగుడ్ల ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న కాలనీ లో రోడ్ సౌకర్యం సక్రమంగా లేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కాలనీ రోడ్డుకి శ్రమదానం చేసి ఆ నిర్మాణం చేపట్టారు. ఈ కాలనీలో కనీసం తాగడానికి





మంచినీళ్లు కూడా రావటం లేదని సరైన డ్రైనేజ్ కూడా లేదని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తంచేశారు. అధికారులు, గ్రామపంచాయతీ వారు కలగజేసుకుని తక్షణమే కనీసం కచ్చా డ్రైనేజ్ అయినా నిర్మించి గ్రావెల్ రోడ్లు వేయించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరావు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు జరగకపోవడం వలన అభివృద్ధి కుంటు పడిందని, తక్షణమే ఎన్నికలు జరిపించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పేరాల శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరావు, ఎండి సాజిత్, కనితి వాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ సీట్లు సాధించిన అంబేద్కర్ నగర్ విద్యార్థులకు సన్మానం

- **చీఫ్ గెస్ట్‌గా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడేం డి.పి.ఆర్.ఓ.శీలం శ్రీనివాసరావు**



**కల్లూరు నవంబర్13 (విజయం న్యూస్):** కల్లూరు పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన బైర్ల అంజలి,పారా శ్రీహర్షలు నీట్ లో మంచి ప్రతిభ కనబరిచి ఉస్మానియా యూనివర్సిటీ లో సీట్లు సాధించిన విషయం తెలిసిందే,వీరికి అంబేద్కర్ నగర్ తరపున ఏర్పాటు చేసినటు వంటి సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీపిఆర్ఓ, ప్రముఖ వితరణశీలి, మానవతావాది శీలం శ్రీనివా సరావును సన్మాన కమిటీ వారు ఆహ్వా నించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన పా ల్గొని ఆవిద్యార్థులకు వారి చదువు పూర్త య్యేంతవరకు ఉచిత స్టడీ మెటీరియల్ ను అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.మన కల్లూరికి,మన అంబేద్కర్ నగర్ కి మంచి పేరు తేవాలని అదే నా కోరికని సభ పూర్వ కంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో జేపీ బిక్స్ యజమాని ఉబ్బన ప్రభాకర్ రావు, ప్రభుత్వం ఉపాధ్యాయులు బీరవల్లి శ్రీనివాసరావు, ముత్తమాల సురేష్, విశ్రాంత ఉపాధ్యాయులు నాగరాజు,కేవీ,కుల పెద్దలు ఉబ్బన గోపాలస్వామి, మన తెలంగాణ పత్రిక ప్రతినిధి ఉబ్బన చంటి,మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఉబ్బన శ్రీనివాసరావు, తిరుమల డైరీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాచప్రో లు రాజశేఖర్,విద్యార్థుల తల్లిదండ్రులు, అంబేద్కర్ నగర్ వాసులు పాల్గొన్నారు.

**జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో**

# పేదలకు దుప్పట్ల పంపిణీ

**బూర్గంపహాడ్ నవంబర్13(విజయం న్యూస్):** స్థానిక మండలంలోని కృష్ణ సాగర్ గ్రామంలో జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ పిల్లి రవి వర్మ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ




చేశారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు పిల్లీ రవి వర్మ మాట్లాడుతూ నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన దాతలు జయరాజు ఫాదర్, బి సునీల్, ఆర్ఎంపి గోవింద్, ఎస్ కే యాకోబ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల ఉప్పలయ్య, జయరాజు, వెంకటేశ్వర్లు, రాజు, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మీయ వనభోజనాలు

**తిరుమలాయపాలెం, నవంబర్ 13 (విజయం న్యూస్):** తిరుమలయపాలెం మండల పరిధిలోని కాకరవాయి గ్రామ పరిధిలో కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయం దగ్గర కాపు సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాసం వనభోజనాలు జరుపుకున్నారు మున్నూరు కాపు సంఘం గ్రామ అధ్యక్షుడు కుదుర్ల మధు, ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మున్నూరు కాపు మండల అధ్యక్షుడు కొలిశెట్టి బిక్షం, మాట్లాడుతూ మున్నూరు కాపులు సంఘటితంగా ఉంటారని ఎవరికి ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో వనభోజనాల్లో పాల్గొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆహ్లాదంగా గడిపారు కోలాటం నృత్యాలతో ఆనందంగా గడిపారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరం ఒక దగ్గరికి వచ్చి కలుసుకునే విధంగా చేసిన మున్నూరు కాపు సంఘం గ్రామ సెక్రెటరీ కోలిశెట్టి వేణు,కి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం లోని పెద్దలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు

# రఘునాథపాలెంలో అభివృద్ధి చేస్తాం

- **అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

**(రఘునాథపాలెం-విజయం న్యూస్):** ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో రూ.49లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు.






ఆదివారం సాయంత్రం బూడిదంపాడు గ్రామంలో రూ.49 లక్షలతో నిర్మించిన సిసి రోడ్స్ డ్రైన్స్ (17పనులు) లను మంత్రి ప్రారంభించారు. మంత్రి గారికి భారీ స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, కొమ్ము నృత్యంతో, అడుగడుగునా బాణసంచా కాల్చి స్వాగతం పలికారు.ఆనంతరం గ్రామంలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ ఆర్డర్స్ కాపీలు, గుర్తింపు కార్డ్స్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి. ప్రియంక, ఎమ్.పి.పి. గౌరీ, ఎ.ఎమ్.సి. చైర్మన్ లక్ష్మి ప్రసన్న, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె. శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ, సర్పంచ్ మీరసాహెబ్ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు అందుకున్న శ్రీనివాస్ చారి

**అశ్వాపురం నవంబర్ 13 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలం, మొండి కుంట వాసి అయిన పదిరావూరి శ్రీనివాసచారి వాస్తు రంగంలో థాయిలాండ్ దేశంలో కొన్ని రోజుల క్రితం అక్కడి గవర్నర్ చేతుల మీదుగా అమెరికన్ యూని వర్సిటీ నుండి డాక్టరేట్ తీసుకున్న సందర్భంగా అనేకమంది ప్రముఖులతో పాటు





ఖమ్మం రాజ్యసభ సభ్యులు మరియు విశ్వబ్రాహ్మణ సంఘాలు శ్రీనివాస చారిని ఘన సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అని సంతోషం వెల్లడించారు. మరెన్నో ఇలాంటి అవార్డులు అందుకోవడానికి ముందు ఉంటాను అని చెప్పడం జరిగింది.

# ఎన్.ఆర్.ఐ. పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటి

- **ఆనందోత్సవములతో జరిగిన ఎన్.ఆర్.ఐ. వన సమారాధన**
- **ఎన్ఆర్.ఐ. పేరెంట్స్ అసోసియేషన్, ఖమ్మం**

**ఖమ్మం, నవంబర్ 18(విజయం న్యూస్):** ఎన్.ఆర్.ఐ. పేరెంట్స్ అసోసియేషన్, ఖమ్మం జిల్లా లికమిటీ ఆధ్వర్యంలో గుర్రం వెంకటనర్సయ్య మామిడి తోటలో కార్తీకమాస వన సమారాధన కార్యక్రమము జరిగింది. మేదరమెట్ల స్వరూపరాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర



రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్.ఆర్.ఐ. పేరెంట్స్ అసోసియేషన్ కార్యక్రమాలను ప్రశంసిస్తూ, నా వంతు సహకారము అందిస్తానని తెలిపినారు. వయసు మీద పడిన ఎన్.ఆర్.బి. తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా బాధ్యులు ఆదుకోవాలన్నారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలను చూసి ఇతర దేశాలలో ఉన్న తమ పిల్లలు ఆనందపడతారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు




నా సహకారం అందిస్తానని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఇటువంటి లికార్యక్రమాలు సామాజిక స్ఫూర్తిని కల్గిస్తాయని అన్నారు. ఎన్.ఆర్.ఐ. పేరెంట్స్ అసోసియేషన్ ఎన్ఆర్ పిల్లల తల్లిదండ్రులకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు. ఈ సభలో జిల్లా గ్రానైట్స్ అసోసియేషన్ కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, సర్పంచుల సంఘం నాయకులు పుసులూరి నరేందర్ మాట్లాడారు. కానూరి హిమబిందు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శివర్గ సభ్యులు, గౌరవాధ్యక్షులు బత్తినేని నీరజ, డిసిపి సుభాష్ చంద్రబోస్, రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, అమెరికా తానా సంఘం నాయకురాలు బిందులత పాల్గొన్నారు. సాయంత్రం మహిళలకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆద్యంతము ఆనందోత్సవములతో జరిగింది.

ఈ కార్యక్రమంలో కోశాధికారి సంధ్యశ్రీ, పారుపల్లి ఝాన్సి, రాములమ్మ, మధురవాణి, మమత, పద్మజ, ఝాన్సి, ఎన్.పద్మ, జయసుజాత, గానప్రియ, దుగ్గి లక్ష్మి, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఐక్యతతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుంది

- **యాదవ వన సమారాధన కార్యక్రమంలో అఖిల భారతయాదవ మహాసభ నాయకులు**

**ఖమ్మం నవంబర్13(విజయం న్యూస్):** యాదవుల ఐక్యతతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు , ముఖ్య అతిథులు రాష్ట్ర యాదవ యువజన అధ్యక్షులు రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని చెరుకూరి గార్డెన్స్‌లో జరిగిన యాదవ వన సమారాధన కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన యాదవులను ద్దేశించి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేవలం అఖిలభారతయాదవ మహాసభ తోనే ములాయం సింగ్ యాదవ్ , లాలు ప్రసాద్ యాదవ్ , బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ లాంటి ఎంతో మంది రాజకీయ నాయకులు అఖిలభారత యాదవ మహాసభ అండదండలతో ముఖ్యమంత్రులు అయ్యారని ఉద్బోధించారు. జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ యాదవవన సమారాధన కార్యక్రమం ద్వాపరయుగం నుండి ప్రారంభించబడిందని, యాదవుల పేరుతో, ఐక్యత వల్ల పదవులు తెచ్చుకున్న కొంతమంది , యాదవుల ఐక్యతను దెబ్బతీయాలనుకోవడం,100సంవత్సరాల గొప్ప చరిత్ర కలిగినదని కొనియాడారు.

గొర్రెలకు బదులు నగదు బదిలీచేయాలని, ఖమ్మం కార్పొరేషన్‌లో



గొర్రెలకు బదులుగా పాడి గేదెలు ఇప్పించాలని, ఎలాంటి బ్యాంకు గ్యారంటీ లేకుండా డిసిసిబి రుణాలను మంజూరు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపరికి ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని , ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి పది లక్షల నష్టపరిహారం ప్రకటించాలని , గొర్రెల కాపరులకు షెడ్లు వెంటనే మంజూరు చేయాలని , మాంసప్ మార్కెట్లో గొర్రెల సంఘాలకు అప్పగించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వాకదాని పుల్లారావు , లోకేష్ యాదవ్, లోడిగా వెంకన్న , అల్లిక వెంకటేశ్వర్లు , లిక్కి కృష్ణారావు , బండి రామ్మూర్తి , చింతలచెరువు లక్ష్మి , విజయలక్ష్మి , పుచ్చకాయల వీరభద్రం , ఎంపీపీ గోసు మధు , కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మధు , కార్పొరేటర్ దొడ్డ నగేష్ , దుబాకుల శ్రీనివాస్ , శివరాం యాదవ్ , పొదిలి సతీష్ , బండారు ప్రభాకర్ , తెల్లబోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం ముస్లిం మైనారిటీ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక : షేక్ నయీమ్

**అశ్వాపురం నవంబర్ 13 (విజయం న్యూస్):** ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా బిఆరెవెస్ పార్టీ అధ్యక్షులు, పినపాక శాసన సభ్యులు రేగా.కాంతారావు ఆదేశాలు ప్రకారం,అశ్వాపురం మండల బిఆరెవెస్



పార్టీ అధ్యక్షులు, కోడి.అమరేందర్, సూచనలు మేరకు ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు ,షేక్.నయీమ్ ఆధ్వర్యం లో అశ్వాపురం మండల కేంద్రము ముస్లిం కాలనీ నందు అశ్వాపురం ముస్లిం మైనారిటీ గ్రామ శాఖ కమిటీ ఏర్పాటు చేయటం జరుగుతుంది.

ఈ సందర్భంగా బిఆరెవెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీ పెద్దపీట వేస్తూ 204 మైనారిటీ పాఠ శాలలు ఏర్పాటు చేయడం, పవిత్రమైన రంజాన్ మాసంలో 800 మసీదులో ఇఫ్తార్ విందులు,బట్టల పంపిణీ ఇవ్వటం,విదేశీ విద్య కోసం 20 లక్షల రూపాయలు సహాయం చేయడం, లాంటి అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ముస్లిం మైనారిటీల పక్షపాతి కేసీఆర్ అని అన్నారు.

అశ్వాపురం ముస్లిం మైనారిటీ గ్రామశాక కమిటీ అధ్యక్షుడిగా, SD. యాకుబ్ అలీ ,ఉపాధ్య క్షుడు, SK. దస్తగిరి, ప్రధాన కార్యదర్శి, MD. అమర్. SK. చాంద్ పాషా.సహాయ కార్యదర్శి, SK. సత్తార్. ఆరగణేజింగ్ కార్యదర్శి, %ూఖ%. యాకుబ్ పాషా మరియు.మండల ప్రధాన కార్య దర్శిగా %వీణ%. అహమ్మద్, అరేగణజింగ్ కార్య దర్శి,స్క్.అబ్దుల్ నజీమ్. నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల బిఆరెవెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డును తవ్వారు నిర్మాణం మరిచారు

- ఐదేళ్ల అయినా పూర్తికాని రహదారి పనులు

**కామేపల్లి నవంబర్13(విజయం న్యూస్):** డోర్నకల్ నుండి వయా పొన్నెకల్లు మీదగా ఇల్లెందు వెళ్ళు ఆర్ అండ్ బి రహదారిని నూతనంగా రోడ్డు నిర్మాణం కొరకు ప్రస్తుత సింగిల్ గా ఉన్న బీటీ రోడ్డును జెసిపిలతో త్రవ్వటం వలన కంకర తేలి రోడ్డు మొత్తం గుంతలు పడి, కంకర తేలి ప్రయాణికులకు, వాహనదారులకు,



పాదాచారులకు ప్రాణ సంకటంగా మారిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి డిమాండ్ చేసారు. రహదారి నిర్మాణం పనులు ప్రారంభించి నేటికీ ఐదు సంవత్సరాలు కావస్తున్నా కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఆవేదన వ్యక్తం చేశారు.

అసంపూర్తిగా ఉన్న రహదారిపై విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి దాపురించిందనిఆరోపించారు. విద్యార్థులు పాఠశాలకు వెళుతున్న సమయంలో వాహనాలు వెళ్ళే టైంలో రాళ్లు లేసి స్కూల్ పిల్లలకు గాయాలు పాలవుతున్నారని అన్నారు. గ్రామంలో ఇండ్లలోకి దుమ్ము, దూళి నిండి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.నిర్మాణ పనుల పట్ల నిర్లక్ష్యపు ధోరణి అవలంబిస్తే ఆందోళన చేపడతామని తెలిపారు.

# కల్లూరు ఆటో అడ్డా యూనియన్ అధ్యక్షుడిగా సింగిశాల కోటిరత్నం

**కల్లూరు నవంబర్13 (విజయం న్యూస్):** కల్లూరు నుండి తిరువూరు రూటుకు కల్లూరు అడ్డా ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడి గా సింగిశాల కోటిరత్నం 46 ఓట్లు మెజార్టీతో ఘన విజయం సాధించారు.అనంతరం ఆటో యూనియన్ సభ్యులతో కలిసి మాట్లాడుతు నాకు ఓటి వేసి గెలిపించిన,నాకు సహకరించి న,నాతోటి ఆటో మిత్రులందరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అయన విజయం న్యూస్‌తో తన అభిప్రా యాన్ని పంచుకున్నారు. యూనియన్ సభ్యులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాన ని,విధి నిర్వహణలో



ఏదైనా సమస్యలు ఎదురైనా,వాటిని నాతోటి డ్రైవర్ల సాకారంతో పరిష్కరిస్తానని, ఆటో యూనియన్‌కు సంఘంలో మంచి గుర్తింపునీ కలిగిస్తానని,ఆటో యూనియన్ యజమానులకు, డ్రైవర్‌లకు తగు సూచనలను నిత్యం గుర్తు చేస్తూ ఆర్థి కంగా, రాజకీయంగా,సేవాపరంగా.ఎల్లప్పు డూ అందుబాటులో ఉంటానని తోటి సభ్యు ల ముందు హామీ ఇచ్చారు.

## యాదవ సమారాధనలో పాల్గొన్న కారేపల్లి మండల నాయకులు

**కారేపల్లి నవంబర్13 (విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆదివారం యాదవ కులస్తుల సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కారేపల్లి మండలం నుండి యాదవ సంఘం నాయకులు, యాదవులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఐక్యతతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, అది కేవలం అఖిల భారత యాదవ మహాసభ తోనే సాధ్యమవుతుందని, అందుకే యాదవులంతా



ఐక్యంగా ఉండాలని సమారాధనలో పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి మండలం యాదవ సంఘం సభ్యులు అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, జంగ వెంకటేశ్వర్లు, పాల వెంకటేశ్వర్లు, రాము, మేకల మల్లయ్య, మేకల కుమార్, జంగ నరేష్, ఇది గాని ఉపేందర్, పాలిక తిరపయ్య, ఎర్నాగి రమేష్, ఇమ్మడి సీత, పోతర్ల మహేష్, కేతిమాల శ్రీను, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నేను రైతు పక్షమే.. ఫ్యాక్టరీ మీది...

- నేను రైతు బిడ్డను.. రైతు క్షేమంగా ఉండాలి
- రైతు కష్టాలు నాకెరుక
- నష్టాలొస్తున్నా రైతు కోసమే ఫ్యాక్టరీ
- మధుకాన్ షుగర్స్ వ్యవస్థాపకులు, టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, నవంబర్ 13(విజయం న్యూస్):** నేను రైతు బిడ్డను.. రైతు కష్టాలు, కన్నీళునాకు బాగా తెలుసు... అందుకే ఎప్పుడూ రైతు బాగుండాలని కోరుకుంటా... వేడుకుంటా..మన షుగర్ ఫ్యాక్టరీ బాగుంటే మనమంతా ఆనందంగా.. సంతోషంగా ఉంటామని మధుకాన్ షుగర్స్ వ్యవస్థాపకులు, టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం మదుకాన్ షుగర్స్ ఫ్యాక్టరీ లో ఈ ఆర్థిక సంవత్సరానికి



చెరకు గానుగను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం ఆయన రైతులనుద్దేశించి మాట్లాడారు. ఫ్యాక్టరీ రైతులదని, ఫ్యాక్టరీ వారి గుండెల్లో ఉందని అన్నారు.తానెప్పుడూ రైతు పక్షంగానే ఉంటానని అన్నారు. అందుకు కారణం రైతు కుటుంబంలో పుట్టడమేనని తెలిపారు. కేవలం రైతుల మీద ఉన్న అభిమానం, ప్రేమ వల్లనే నష్టాల్లో ఉన్న ఫ్యాక్టరీ ని తీసుకొని నడుపుతున్నారని చెప్పారు. ఫ్యాక్టరీని తీసుకొని 21 ఏళ్ళయిందని , అందులో కేవలం 3 ఏళ్ళు



మాత్రమే లాభాలు వచ్చాయని, 17 ఏళ్లు నష్టాలున్నాయన్నారు. అయినా రైతును ఆదుకోవాలని ఫ్యాక్టరీ ని ముందుకు నడిపిస్తున్నారని నామ చెప్పారు. రైతులు సంతోషంగా ఉండాలని భావించే వ్యక్తినని అన్నారు.నన్ను గెలిపించి, ఆశీర్వదించి, పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకున్నాని గుర్తు చేసి,ఆనాడు కేంద్ర ప్రభుత్వం పై వేలాది మంది రైతులు చేసిన ఆందోళన గురించి ఉదహరించారు. పార్లమెంట్ లో ఫ్యాక్టరీ యాజమాన్యాల కు అనుకూలంగా, రైతులకు వ్యతిరేకంగా అప్పటి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో బిల్లు పెట్టిందని, నేను రైతు బిడ్డ పక్షంగా ఉండి, దానిని తీవ్రంగా ఖండించి,బిల్లులోని కొన్ని క్లాజులను మార్చేంత వరకు కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డుకున్నానని గుర్తు చేశారు. నేనెప్పుడూ రైతు పక్షమేనన్నారు.రైతులు కూడా ఫ్యాక్టరీ పై ఈగ వాలకుండా చూస్తున్నారని అన్నారు. మీకు నేను చెప్పేది ఒక్కటే ఫ్యాక్టరీని రక్షించుకోండి.. అది మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుతుం దన్నారు. రాజకీయలకతీతంగా ఫ్యాక్టరీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు చిన్నమ్మ దంపతులు, నామ కృష్ణయ్య, నామ సోదరి కమ్మ ధనమ్మ,జిల్లా రైతు బంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపీపీ, స్థానిక రైతులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, సంస్థ సిబ్బంది , తదితరులు సంస్థ ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.

# సేవలోనే ధన్యత : ఎంపీ నామ

- ఎన్. ఆర్. ఐ. పేరెంట్స్ వన సమారాధన కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, నవంబర్ 13(విజయం న్యూస్):** ప్రజా సేవను మించినది మరొకటి లేదు... డబ్బు ముఖ్యం కాదు.. మనం చేసిన సేవలు, మంచి పనులే ప్రజల హృదయాల్లో గుర్తుండి పోతాయని టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలో ఎన్.ఆర్.ఐ. పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్. ఆర్. ఐ. పేరెంట్స్ కమిటీ పక్కా ప్రణాళికతో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని, అందుకు అవసరమైన సహకారం తన వైపు నుంచి ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. తాను పల్లెటూరి నుంచి వచ్చిన రైతు బిడ్డను.. అక్కడి వారి కష్టాలన్నీ తెలుసన్నారు. కష్ట పడి పైకి వచ్చి, ఉన్నతలుగా ఎదగడం అభినందనీయమన్నారు. తాను సంపాదించిన దానిలో కొంత ప్రజా సేవకే ఖర్చు చేస్తున్నానని అన్నారు. జీవితంలో డబ్బు కంటే విలువైనది సేవా దృక్పథమని , మనం చేసిన సేవలే మానవ జన్మకు సార్థకమన్నారు. ఇటు ప్రజా నాయకునిగా, ట్రస్ట్ నుంచి, హైదరాబాద్ లోని బసవ తారకం కేన్సర్ ఆస్పత్రి ట్రస్టీ సభ్యునిగా ప్రజలకు సేవలు అందిస్తున్నామని, అందులోని తనకు తృప్తి ఉందని



అన్నారు. సేవకు వెల కట్టలేమని నామ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ఎన్. ఆర్. ఐ. పేరెంట్స్ కమిటీ బాద్యులు స్వరూపారాణి, హిమబిందు, తదితరులు తో పాటు ఎన్. ఆర్. ఐ. ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ ను శాలువతో సన్మానించారు.

### సేవకు ప్రతి రూపం ఆర్య వైశ్యులు

మన దేశం వివిధ సంస్కృతి, సంప్రదాయాలకు ననిలయమని, అందులో భాగమే మన సమైక్యతకు వన సమారాధనలు అని ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సేవకు పెట్టింది పేరు ఆర్య వైశ్యులన్నారు.



ఏ సేవ చేయాలన్నా వారికి వారే సాటన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన వందలాది మంది ఆర్య వైశ్య లు , ప్రముఖులు చెరుకూరి కృష్ణమూర్తి, ఎం. వెంకటేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### దైవత్వానికి నిదర్శనం బ్రాహ్మణులు

అలాగే బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధన కార్యక్రమంలో కూడా ఎంపీ నామ పాల్గొన్నారు. దైవత్వానికి నిదర్శనమే బ్రాహ్మణులు అన్నారు వారు లేనిదే ఏ కార్యక్రమం ముందుకు సాగదన్నారు. ఈ కార్యక్రమంలోరైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, సంఘం బాద్యులు, బ్రాహ్మణలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు..

### నామ పరామర్శలు

ఎంపీ నామ ఈ సందర్భంగా కూసుమంచి మండలం మల్లేపల్లిలో జరిగిన తాళ్లూరి భాగ్యమ్మ సంస్మరణ సభలో పాల్గొని, నివాళులు అర్పించారు. సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన నున్నా వెంకటయ్య ఇంటికి వెళ్లి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావును కలిసిన ఏన్కూర్ గురుకుల పూర్వ విద్యార్థులు

**కల్లూరు నవంబర్ 13 (విజయం -న్యూస్):** మున్నూరు కాపు కుల సంఘం అధ్వరంలో ఏర్పాటు చేసుకున్నటువంటి కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడ ల శ్రీనివాసరావును ఆయన చదువు అభ్య సించిన ఏన్కూరు గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు1994,2001 సంవత్సర కాలంలో పదవ తరగతి విద్యార్థులు కిన్నెర ఆనందరా వు,మోదుగు జోగారావు,గొల్లమందల భాస్క ర్ రావు,హెల్త్ డైరెక్టర్ బ్యాచ్ విద్యార్థి కృష్ణారా వు,సురేష్ కుమార్,మధుకర్,శ్రీనివాసరావు తదితరులు కలిసి ఆత్మీయంగా పలకరించు కున్నారు. ఈ సందర్భంగా హెల్త్ డైరెక్టర్ శ్రీనివా సరావు పూర్వ విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు,డాక్టర్ జిఎస్ఆర్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడానికి అంద రూ సహకరించాలని సందర్భంగా కోరారు. పూర్వ విద్యార్థులను ఈ విధంగా కలుసుకోవ డం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

## యూనిట్ ఆఫ్ మాల ఉచిత వైద్య శిబిరం

**తిరుమలాయపాలెం, నవంబర్ 13 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో యూనిటీ ఆఫ్ మాల జిల్లా,మండల కమిటీ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ముందుగా భారతరత్న డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటానికి పూలమాలలు వేసి చిలకపత్తిని కనకయ్య, పర్య వేక్షణలో ఉచిత శిబిరం. ఆరోగ్య పరీక్షలు మందుల పంపిణీ చేశారు ఆరోగ్య శిబి రంలో డా.కె.స్వర్ణకుమారి స్త్రీ వైద్య నిపుణులు,డా.జి.కిరణ్ కుమార్ గుండె,షుగర్ వ్యాధి నిపుణులు,డా వి.శివకృష్ణ మానసిక వైద్య నిపుణులు,రోగులను పరీక్షించి, ఉచిత మందుల పంపిణీ చేశారు ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించారు 300 మంది అనారోగ్య బాధితులు హాజరు అయినారు ఆరోగ్య శిబిరం నిర్వహణలో మండల యూనిటీ ఆఫ్ మాల అధ్యక్షుడు గుజ్జ.రామకృష్ణ, కమిటీ సభ్యులు సందు.రాజు, అనపర్తి.కొండలు, చిట్టిమల్ల.వీరభద్ర గుజ్జ.సతీష్, అనపర్తి వెంకటేష్, గుజ్జ.మధు, గుజ్జ రవి, అనపర్తి. విజయ్ జిల్లా అధ్యక్ష,కార్య దర్శులు కందుల ఉపేందర్, గుమ్మడి.కనకరాజు, చింతమల్ల.సుందర్రావు, చిలకబత్తిని. సీతారా ములు, మహిళ అధ్యక్షురాలు బందెల.నాగలక్ష్మి, స్టీరింగ్ కమిటీ సభ్యులు రిటైర్డ్ ఆర్డీవో గులగట్టు.ఎల్లయ్య, రిటైర్డ్ టెక్నీకల్ ఆఫీసర్ శ్రీ మెడికొండ.శౌరీ, స్థానిక న్యూ డెమోక్రసీ నాయకులు గొర్రెపాటి రమేష్, జక్కుల యాదగిరి, తోట శ్రీను, పల్లె.మల్లయ్య, పాల్గొన్నారు ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న,డాక్టర్లకు, ఆసుపత్రుల సిబ్బందికి,గ్రామ ప్రజలు యువజన సంఘం కృతజ్ఞతలు తెలిపారు

## సైకిల్ మీద శబరిమలై యాత్రకు బయలుదేరిన యామల శ్రీను

- **యాత్రకు ఏ ఆటంకం కలగకుండా చూడాలని అయ్యప్పను కోరిన సహచర భక్తులు**

**సత్తుపల్లి నవంబర్ 13 (విజయం న్యూస్):** సత్తుపల్లి మండలం,గంగారం గ్రామానికి చెందిన యామల శ్రీను(విల్లు),గంగారం గ్రామం నుండి, శబరిమలైకు సైకిల్ మీద యాత్ర చేస్తు న్నారు.దాదాపు ఈ యాత్ర పూర్తి చేసుకునేం దుకు



12రోజులు పట్టనుంది. ఈ యాత్రకు నైతిక మద్దతుగా తోటి మాలదారులు అయి నా యామల భోగేశ్వరరావు, (గురుస్వామి) అయ్యప్ప పీఠం సభ్యులు,కొండపల్లి మహేష్, మిద్దె నాగరాజు,బెజవాడ మనోజ్,కొండపల్లి మనోజ్,యామల సాయి జితేంద్ర,యామల మాధవరావు,నాగరాజు,లక్ష్మణరావు,వీర్లపాటి వరుణ్,చీపి కేశవ,గ్రామ ప్రజలు పాల్గొని శ్రీను చేసే యాత్రకు ఎటువంటి ఆటంకం కలగకుండా,చూడాలని అయ్యప్ప స్వామిని భక్తి పూర్వకంగా కోరీ,యాత్రికుడికి ధైర్యం తెలిపారు.

# పదోన్నతులు బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలి

- **యుటిఎఫ్ నేత నారాయణకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు**



**కారేపల్లి నవంబర్13 (విజయం న్యూస్):** ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జీవీ. నాగ మల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండల మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్ లేక నీరసించి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకు యుటిఎఫ్ ముందుంటుందని దాని కనుగుణంగా కార్యాచరణ చేపడుతుందన్నారు. పండిట్ పదోన్నతులు, పెండింగ్ లో ఉన్న డి.ఏ విడుదల, ఏజెన్సీ అలవెన్స్ జీవో, హెల్త్ కార్డులను పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఐటిడిఏ, మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అంతకుముందు దివంగత యుటిఎఫ్ నేత నాగాటి నారాయణకు నివాళులర్పించారు.

**యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక**

కారేపల్లి మండల నూతన కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా నిర్వహించారు. అధ్యక్షులుగా ఎం. నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా బీ.మంగిలాల్, ఉపాధ్యక్షులుగా ఎన్.శిరీష, ఎం శ్రీనివాసరావు, కోశాధికారిగా గంగాధర్, కార్యదర్శులుగా ఈర్యా, సూర్య, హెచ్.భాస్కర్, నాగలక్ష్మి, రామారావు, కృష్ణారావు, ఆడిటర్ గా డి.రాంబాబు లను ఎన్నుకున్నారు. ఎన్నికలకు అధికారులుగా ఎం.నరసింహారావు డి.నాగేశ్వరావులు వ్యవహరించారు.

# చిన్నారిని ఆశీర్వదించిన పొంగులేటి

**ఎర్రుపాలెం:** తెరాస రాష్ట్ర నాయకులు ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఎర్రుపాలెం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా తక్కెళ్లపాడు మాజీ ఎంపీటీసీ శీలం అక్కమ్మ మనుమడు మహిరాంరెడ్డి అన్నప్రసన్న వేడుకకు హాజరై





చిన్నారిని ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్లు అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, తుళ్ళూరి బ్రహ్మయ్య, జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, బొమ్మెర రాంమూర్తి, జెడ్పీటీసీ శీలం కవిత, సర్పంచ్ కూరపాటి సుందరమ్మ, ఎంపీటీసీ కూరపాటి యశోద, ఉప సర్పంచ్ అయిలూరి నాగిరెడ్డి, నాయకులు ముక్కెర రామకృష్ణారెడ్డి, అయిలూరి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ముక్కెర లక్ష్మారెడ్డి, తలుపుల విజయ్ బాబు, శివలింగారెడ్డి తదితరులు ఉన్నారు.

**మధిరలో పర్యటించిన పొంగులేటి**

మధిర: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం మధిర మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇటీవల మృతిచెందిన రిటైర్డ్ టీచర్ యన్నం సుంకిరెడ్డి దశదిన కర్మలో పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మైలవరపు వీరభద్రరావు కుమార్తె బారసాల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా తునికపాడు రోడ్డులోని మామిడితోటలో జరుగుతున్న పద్మశాలిల వనభోజన మహోత్సవానికి హాజరై ప్రసంగించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్లు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, తుళ్లూరి బ్రహ్మయ్య,జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, బొమ్మెర రాంమూర్తి, సొసైటీ ఛైర్మన్ కటికల సీతారామిరెడ్డి, చావలి రామరాజు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, జెడ్పీటీసీ శీలం కవిత, మొండితోక సుధాకర్, అక్కినపల్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

**చింతకానిలో పర్యటించిన పొంగులేటి**

**చింతకాని:** తెరాస రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం చింతకాని మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా వందనంలోని శివాలయం ఆవరణలో జంగమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వనభోజన మహోత్సవానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పొంగులేటిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. పలు శుభకార్యక్రమాలు,



ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ నారపొగు వెంకటేశ్వర్లు, మండల రైతు బంధు కన్వీనర్ కిలారు మనోహర్, సొసైటీ ఛైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**ఖమ్మం నగరంలో పర్యటించిన పొంగులేటి**

**ఖమ్మం:** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఖమ్మం నగరంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పుట్టకోటలో బీరెడ్డి నాగిరెడ్డి మనుమడు అన్న ప్రసన్న వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. గొరిల్లా పార్కులో జరిగిన అంగన్ వాడి టీచర్ భవాని మనువళ్ళ పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారులను దీవించారు. అదే విధంగా నగర బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్ఎన్ మూర్తి తోటలో జరిగిన వనభోజన



మహోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబిస్వర్ణ కూమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, బొమ్మెర రాంమూర్తి, షేక్ ఇమామ్ భాయ్, చింతమళ్ల గురుమూర్తి, మియాభాయ్, బోడా శ్రావణ్ కుమార్, యువనేత గోపి, కరాటే వేణు, బి.శేఖర్ యాదవ్, ఎండీ. షారుఖ్, చావా ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

**-మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం:** నేటి బాలలే రేపటి పౌరులు అని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బాలలదినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి జిల్లాలోని బాలబాలికలందరకీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాలబాలికలకు అందిస్తున్న విద్యా సదుపా యాలు దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సదుపాయాలను వినియోగించుకుని బాలబాలికలు ఉన్నతస్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా పొంగులేటి ఆకాంక్షించారు.



## నియోజక వర్గంలో కొనసాగుతున్న
# మాజీ మంత్రి..సంభానీ పర్యటన

● పిల్ల చేష్టలతో పార్టీకి చెడ్డపేరు తేవద్దని హెచ్చరిక.. భారీగా హాజరైన నాయకులు

**కల్లూరు నవంబర్13 (విజయం -న్యూస్):** కల్లూరు మండలం బత్తులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి,టిపిసిసి ఉపాధ్యక్షులు,సంభానిచంద్రశేఖర్ పాల్గొని పలు అంశాలపై మాట్లాడుతూ.పేదల అభ్యున్నతే ధ్యేయంగా,అణిచివేయబడుతున్న వర్గాలకు చేయూతనిస్తూ,రేపటితరం ఉజ్వల భవిష్య త్ కోసం అన్ని రకాల మతాల సాంప్రదాయా లని గౌరవిస్తూ రాహుల్ గాంధీ చేపట్టిన పాద యత్రకి సంఘీభావం తెలుపుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సమస్యలు గురించి మాట్లాడటం జరిగింది.అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ,పిల్ల చేష్టలతో సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్నటువంటి ఇమేజ్ ను పాడుచేయవద్దని, అంకిత భావంతో పనిచేసుకుంటూ పోతే పద వులు వాటంతట అవే వస్తాయని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలన నుం డి విముక్తికై దేశంలోని ప్రజలందరూ కదం తొక్కుతున్న విషయాన్ని వివరించారు.రాను న్న రోజుల్లో ప్రజలు ఈ దొంగల ప్రభుత్వాలకి చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని గెలిపించా లని ప్రజలను కోరారు.కార్యక్ర మంలో సత్తుపల్లి నియోజకవర్గ టీపీసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు పెద్దబోయిన దుర్గాప్రసాద్,ఎస్సీ సెల్ రాష్ట్ర డిప్యూటీ కన్వీనర్ కొండూరు కిరణ్ కుమార్, ఎంపీటీసీ మాదిరాజు లక్ష్మణరావు,మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి,కత్తి మాధవరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి,బొగ్గుల వసంతరెడ్డి, జనార్ధన్ రెడ్డి,అప్పారావు, ఆళ్ళవెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, కలసాని కృష్ణయ్య,పాయపుర్ సర్పంచ్ శర్మ, మాజీ ఎంపీపీ గోపాలస్వామి,తోట జనార్ధన్, నియోజకవర్గ ఇన్సూరెన్స్, కోఆర్డినేటర్ స త్యం,శౌరి,ప్రచార కమిటి నాయకులు బొడ్డు కృష్ణ,పోతురాజు నరేంద్ర,అఫ్రోజ్,సమీర్,రమే శ్,తేల్లూరి చుక్కా,శీలం రామయ్య,భాస్కర్ రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాళోజీ నేటి తరానికి ఆదర్శం
## -మంత్రి పువ్వాడ

**(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్):** ప్రత్యేక తెలంగాణ కావాలి, రావాలి అని తన జీవితాన్ని తెలంగాణ కోసం త్యాగం చేసిన మహౌన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు గారు నేటి తరానికి ఆదర్శమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రజా కవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణ రావు గారి వర్ధంతి సందర్భంగా ఖమ్మం బస్ స్టాండ్ ఆర్ఎం ప్రభులత అధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్ నందు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మన ప్రాంత బిడ్డల త్యాగాలను మనందరం గుర్తు చేసుకొని వారి అడుగుజాడల్లో నడవాలనే ఉద్దేశంతో జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. సమాజంలో జరుగుతున్న, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపైన ఆయన కవితల ద్వారా చైతన్య వంతులను చేశారని,




అయన స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకొవాలని సూచించారు. తెలంగాణలో అక్షర జ్యోతిని వ్యాపింపజేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్తును స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడని మంత్రి తెలిపారు.

రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945లో పరిషత్తు ద్వితీయ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్యసాహసాలను అతని అభిమానులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటుంటారని మంత్రి కొనియాడారు.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల
# సమస్యలు పరిష్కరించండి:మంగీలాల్

**మణుగూరు రూరల్, నవంబర్ 13:** సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా సింగరేణి సెక్యూరిటీ అధికారులకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడారు సింగరేణి వ్యాప్తంగా సింగరేణి సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా అనేక ఏజెన్సీలకు చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు విధులు నిర్వహిస్తున్నారనీ సింగరేణి సంస్థ ఆస్తుల కాపాడడంతో పాటు పై అధికారుల ఆదేశాల మేరకు పలు కార్యక్రమాల్లో కూడా వీరు పర్మినెంట్ గార్డులతో సమానంగా పనిచేస్తూ సింగరేణి సంస్థకు సేవలందిస్తున్నారను ఇప్పటివరకు వీరికి మెడికల్ యంవీటికి సంబంధించిన ఖర్చులు వీరే భరిస్తున్నారు దీంతోపాటు కాంట్రాక్టర్లు మారిన ప్రతిసారి షూ యూనిఫామ్ ఇతర డ్రెస్ మెటీరియల్ కు సంబంధించి సెక్యూరిటీ డిపాజిట్ల పేర కూడా వేలకు వేలు డిమాండ్ చేస్తున్న పరిస్థితి ఈ విషయమై ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గతంలో కూడా పలు మార్లు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకురావడం జరిగింది ఇటీవల 26-9-2022 హైదరాబాదులో ఏఎల్ సి సమక్షంలో సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలతో మెడికల్ వీటిసికి యూనిఫామ్ కు సంబంధించి చేసుకున్న ఒప్పందం ప్రకారం కూడా ఈ సమస్యలు పరిష్కరించాలని తక్షణమే సర్క్యులర్ జారీ చేయాలని కోరుతున్నాము వీటితోపాటు ఈ క్రింది సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాము

సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు మెడికల్ యంవిటిసి ఖర్చులు సింగరేణి యాజమాన్యమే భరించాలి

షూ యూనిఫామ్ ఇతర మెటీరియల్ కూడా సింగరేణి యాజమాన్యమే ఉచితంగా ఇవ్వాలి

కరోనాతో మృతి చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్ గ్రే షియా త్వరగా చెల్లించాలి

విధి నిర్వహణలో కానీ లేదా ప్రమాదవశాత్తు కానీ గాయపడిన లేదా దురదృష్టవశాత్తు చనిపోయిన వారి కుటుంబాలు అనాధలు కాకుండా సోషల్ సెక్యూరిటీ ఫండ్ ఏర్పాటు చేయాలి, సింగరేణి కార్మికుల కు జాతీయ బ్యాంకులు అమలు చేస్తున్నట్లుగా వీరికి కూడా సంబంధిత



స్కీములు వర్తింప చేయాలి.

వైద్యం కొరకు ఈఎస్ఐ పథకం అమలు చేయాలి , వీరి పిల్లలకు సింగరేణి లో ఉచిత విద్య అందించాలి

ఖాళీగా ఉన్న క్వార్టర్లను ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు కేటాయించాలి

సిక్ లీవ్, క్యాజువల్ లీవ్లు ఇవ్వాలి

ఇటీవల మృతి చెందిన బుర్ర శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలి

ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు రామ్ అవతార్,ఎం సుధాకర్ జి రాజశేఖర్ శేఖర్ బాబు కాసిం జి కరుణాకర్ వై ప్రభాకర్ రావు సాయిరాం కోటేశ్వరరావు ఎండి ఇమామ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# బుడుగు బజార్‌లో గడ్డి వాము దగ్ధం

**అశ్వాపురం నవంబర్ 13 (విజయం న్యూస్):** అశ్వాపురం మండల కేంద్రంలోని బుడుగు బజార్ లో ఆదివారం సాయంత్రం రైతు సిలువేరు వీరభద్రం కు చెందిన గడ్డి వాము ప్రమాదవశాత్తు మంటలు వ్యాప్తి చెంది గడ్డివాం పూర్తిగా దగ్ధమైంది . ఫైర్ ఇంజన్ మణుగూరు నుంచి వచ్చేలోపు పూర్తిగా దగ్దమై సుమారు 30 వేల ఆస్తి నష్టం జరిగినట్టు రైతు చిలువేరు వీరభద్రం తెలిపారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు ఆసక్తి గల వారు సంప్రదించగలరు.

ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.